

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 11 సెప్టెంబర్ 2025

పేజీలు 11




# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్

## విజయోత్సవ సభకు వెల్లువలా జనం..

- జిల్లాతో పాటు రాయలసీమ వ్యాప్తంగా తరలివచ్చిన శ్రేణులు...
- వేదికను అలంకరించిన అతిరథ మహారథులు...
- ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకేసారి రావడంతో దద్దరిల్లిన ప్రాంగణం...
- ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్న నిర్వాహకులు...
- భద్రతా చర్యలు చేపట్టడంలో జిల్లా ఎస్పీ భేష్.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన డిజిపి

మిగతా 4లో




# అవినీతి

# 'శోభ'యమానం!

- అన్నీ తెలిసినా చర్యలకు ఉన్నతాధికారుల మౌనం
- ఆవిరవుతున్న గూగూడు కుళ్లాయి స్వామి ఆస్తులు..
- కనుమరుగవుతున్న దాతల భూ"దానం స్థలాలు
- నోరు మెదపకుండా గప్ చుప్‌గా అద్దెలు, ఆస్తులు మేస్తున్న శోభ అండ్ టీమ్
- "మేజర్ న్యూస్" వరుస కథనాలతో ఉలిక్కిపడుతున్న దేవాదాయ శాఖ
- రాష్ట్ర ఉన్నత" అధికార పాలకులే స్పందించాలంటున్న భక్తాదులు



అన్ని ప్రభుత్వ శాఖల్లో కంటే దేవాదాయ శాఖ ఎంతో పవిత్రమైనది. అచ్చోట తప్పు చేయాలన్నా, ఆయా స్వాముల ఆస్తులు, ఆదాయాన్ని హరించాలన్న ఏమైనా పర్వాలేదనే ధనదాహపు తెగింపు ఉండాలి. అందులోనూ కొన్ని దేవాలయాల్లో ఆయా స్వాముల మహత్యం తిన్న వారి కుటుంబ సభ్యులపై కన్నం పడుతూనే ఉంది. మొన్నటికి మొన్న బుక్కరాయసముద్రం మండలంలోని పవిత్రమైన ముసలమ్మ దేవాలయంలో కొందరు దొంగలు చీటీ రాసి మరి ఆ అమ్మవారి సొమ్ము ఆపహరించి నందుకు తమ కుటుంబంలోని పిల్లల ఆరోగ్యం పాడైపోయిందని లిఖితపూర్వకంగా లేఖ రాసి మరి అదే దేవాలయంలో మూటకట్టి ఆ డబ్బుల సంచినీ వేసి వెళ్ళిపోవడం మనమందరం మీడియా ఆధారంగానే తెలుసుకున్నాము. అంతటి మహత్యమున్న కొన్ని దేవాలయాల్లో ఇప్పటికి కూడా అక్కడి కొందరు దేవాదాయ అధికారులు అవినీతి, అక్రమాలకు ఉన్నతంగా కొందరు ఉన్నత అధికారుల అండదండలతో పాల్పడుతుండడం విశేషం..

■ శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్

### మచ్చుకు ఒక ఉదాహరణ..

శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో వెలిసిన గూగూడు కుళాయి స్వామి దేవాలయం. హిందూ,ముస్లిం అన్ని వర్గాలు ఎంతో పవిత్రంగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి ఆ కుళ్లాయి స్వామిని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించుకుంటున్నారు. అంతటి ఆ పవిత్రమైన దేవాలయంలో అవినీతి "శోభా"యమానంగా వెల్లి విరిసి రాష్ట్ర ఆ శాఖ "ఉన్నత అధికార పాలకుల పైనే సందేహించే పరిస్థితి దాపరించడంతో భక్తాదులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 4లో



### సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభలో

# కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజల సమస్యలను లేవనెత్తిన ఎమ్మెల్యే

- మా ప్రాంతంలో దాదాపు 2000 కిలోమీటర్లు విస్తీర్ణం మేర పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి
- డిప్యూటీ సీఎం పంచాయతి రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కు బహిరంగ సభలో సమస్యలు విన్నవించిన.. - ఎమ్మెల్యే
- కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్ల అభివృద్ధికి మహర్దశ పట్టనుందా.. - ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మా ప్రాంతంలో గుంతల రహదారు వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు, దాదాపు 2000 కిలోమీటర్ల విస్తీర్ణం మేర పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్లు అద్వాన స్థితిలో ఉన్నాయి. గత వైసిపి పాలనలో అధ్వానంగా రోడ్లు తయారయినాయంటూ నియోజవర్గ సమస్యలపై సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభలో గల మెత్తిన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మాట్లాడుతూ అసలే కళ్యాణదుర్గం ప్రాంతం వెనుకబడిన ప్రాంతం, తమ

మిగతా 2లో



# రాష్ట్ర అభివృద్ధికి నాలుగు స్తంభాలు

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధికి నాలుగు స్తంభాలు అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభ వేదికపై ఎమ్మెల్యే జెసి ప్రసంగించారు. సభలో జేసి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగానికి నాలుగు స్తంభాలు ఉన్నట్లుగా, మన రాష్ట్రానికి నాలుగు స్తంభాలు అన్నారు. మొదట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన తీసుకున్న నిర్ణయాలు ఒక రాష్ట్రానికే కాకుండా దేశ భవిష్యత్తుకే ఉపయోగపడేలా ఉంటాయన్నారు. అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువిజన్ ఉన్న నాయకుడుగా రాష్ట్రం న్ని రూపురేఖలు మారుతున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర బాగుకోసం విప్లవకారుడిగా ముందుకొచ్చిన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా 4లో

## పలువురు ప్రధానోపాధ్యాయులకు సన్మానం

### హెచ్ఎం గౌరీ శంకర్ సేవలు అభినందనీయం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకుని పలురు ఉపాధ్యాయులను , ప్రధాన ఉపాధ్యాయులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అబ్దుల్ మునఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు... ఈ సందర్భంగా అబ్దుల్ మునాఫ్ మాట్లాడుతూ గతంలో ప్రధాన ఉపాధ్యాయుడుగా పనిచేసిన గౌరీ శంకర్ సేవలు అభినందనీయమని ఆయన సేవలకు ప్రతి కాని అన్నారు.. అనంతరం గౌరీ శంకర్ ను పూలమాలతో శాలువాతో సత్కరించారు.. సీనియర్ గణిత ఉపాధ్యాయుడు తొండ హనుమంతప్పను ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో మండలంలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు రక్తహీనత నిర్మూలన, వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉండేందుకు తాజా ఆకుకూరలు, కూరగాయలు మిళితమైన భోజనాన్ని ఆహారంగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల నుంచి హాజరైన గర్భవతులకు డాక్టర్ లక్ష్మీ చందన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి గర్భవతి సకాలంలో అన్ని పరీక్షలు చేయించుకోవాలని, దీంతో ప్రమాద సంకేతాలు కలిగిన గర్భవతులను గుర్తించి వారికి అవసరమైన సేవలందించేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోవాలని, దీంతో మాతా శిశు మరణాలు నివారించవచ్చని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ మాట్లాడుతూ గర్భవతులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని దీంతో తల్లి క్షేమంగా ఉండడమే కాకుండా బిడ్డ ఆరోగ్యంగా పెరిగి వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటారని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో లభించే ఉడికించిన కోడిగుడ్డు, ఎండు ఖర్జూరం, వేరుశెనగ చిక్కి తింటే రక్తహీనత సమస్య లేకుండా సురక్షిత, సాధారణ ప్రసవం కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి అరుణ కుమారి, ఎం ఎల్ హెచ్ పి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## చీడపీడల నివారణతో అధిక దిగుబడి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్లో భాగంగా సాగుచేసిన పలు రకాల పంటల్లో చీడపీడల నివారణపై ప్రత్యేక చొరవ చూపితే అధిక దిగుబడి సాధ్యమేనని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మండలంలోని పెద్ద ముష్టూర్ లో ఏవో రామకృష్ణుడు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా లాంటి ఉత్పత్తులను వాడితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. యూరియా నుంచి లభించే ఫలితమే నానో యూరియా ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ, వ్యవసాయ సహాయకురాలు రాధిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభలో కళ్యాణదుర్గం నియోజవర్గ ప్రజల సమస్యలను లేవనెత్తిన ఎమ్మెల్యే

» మొదటి పేజీ తరువాయి

ప్రాంతంలో మిగిలిన రోడ్లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. గత వైసిపి పాలనలో ఏ ఒక్క రోడ్డు అధ్వాన స్థితిలోనే ఉండేదని కనుక నిధులు మంజూరు చేసి నియోజవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో రోడ్లను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదంటూ సురేంద్రబాబు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్ల అభివృద్ధికి, మరమ్మతులకు 900 కోట్లు విడుదల చేసిందన్నారు రాష్ట్రంలో నేషనల్ హైవే రోడ్ల సైతం అభివృద్ధి చేసినారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ నిర్వహించడం ఆనందదాక విషయం అన్నారు. ఈ బహిరంగ సభతో చరిత్రలో ఉమ్మడి అనంత ప్రజలలో నిలిచిపోయే సభగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అనంతరం కళ్యాణదుర్గం, జీవనాడిగా పేరుందిన బీటీపీ ప్రాజెక్టుకు ప్రభుత్వం చొరవ మరింత నిధులు మంజూరు చేయాలని తెలిపారు.. బీటీపీ ప్రాజెక్టు మరింత అభివృద్ధి చేస్తే 114 చెరువుల నింపి రైతుల జీవితాల కళ్ళల్లో సస్యశ్యామలం చేస్తామన్నారు.

## వసతి గృహం విద్యార్థులకు వైద్య పరీక్షలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : వసతి గృహాల్లో విద్యను అభ్యసించే బాలురు, బాలికలు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. బుధవారం వజ్రకరూరు లోని ఎస్సీ బాలికలు, బీసీ బాలుర వసతి గృహంలో డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం బాలురు, బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను అందజేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వసతి గృహం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గుర్తు చేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, సంపత్ కుమార్, శ్రీలక్ష్మి, రాజేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి భారతి, ఆశా కార్యకర్త కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ హిట్ బహిరంగ సభకు వెళ్లిన కూడేరు మండల టిడిపి శ్రేణులు..



కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నుండి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు, బుధవారం అనంతపురం నగరంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు కూడేరు మండలం నుండి అన్ని గ్రామాల నుండి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు కూడేరు మండల వ్యాప్తంగా భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు వేలలోఅధిక సంఖ్యలో బస్సుల్లో ద్విచక్ర వాహనాల్లో బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో కూడేరు తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, బాటా వెంకటేష్, జయప్రకాష్ గౌడ్, బోయ నారాయణస్వామి, అంకేవిర్రి స్వామి, కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ నాయకుల కేశవ నాయక్, కలగళ్ల హనుమంతు, మద్దినేని శ్రీనివాసులు నాయుడు, చంద్రారెడ్డి, ఎడమల ధనుంజయ, నీళ్ల శివ, కొడిమిమల్లేబులు, డీలర్ శివ, గొల్ల వెంకటేష్ యాదవ్, ఎద్దుల సుధాకర్, ఎస్సీ సెల్ నాయకులురామాంజనేయులు. తదితరులు పెద్ద ఎత్తున సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభకు గ్రామ గ్రామాల నుండి భారీగా తరలి వెళ్లారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

### వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితమని, గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకుంటే, తల్లితోపాటు బిడ్డ ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని డాక్టర్ వెంకటేష్ నాయక్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ తెలిపారు. బుధవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఆరోగ్య విషయాలపై వారికి అవగాహన కల్పించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన సంపూర్ణ ఆహారం తీసుకుంటే మేలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను అలవరచుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఇచ్చే మందులు, మాత్రలు సక్రమంగా వాడాలని సూచించారు. చురుకైన సంతానం కోసం సాధారణ ఉప్పుకు బదులు అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలని గుర్తు చేశారు. మగ పిల్లల మీద మోజుతో గర్భిణీలు స్కానింగ్ చేసి గర్భస్థ శిశువు ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్ చేయిస్తున్నారని, ఇలాంటివి చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేస్తున్నారని గర్భవతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్వైజర్ శేఖర్ కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వర్ణలత, స్టాఫ్ నర్సులు అనిత, జీన తున్నీసా, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ విజయప్రసాద్, సి హెచ్ ఓ లు భారతి, హిమబిందు, భవాని, రూప తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడును కలసిన టిడిపి సీనియర్ నాయకులు దేవినేని తేజ, అవినాష్, గోపి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలో బుధవారం చేపట్టిన సూపర్ సిక్స్, సూపర్ హిట్ అనే భారీ బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు ను, కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని ధర్మతేజ, అవినాష్, గోపి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కళ్యాణదుర్గం స్థితిగతులను, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు.

## సూపర్ సిక్స్ సభను విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు

### మండల టిడిపి కన్వీనర్ బోయ శ్రీనివాసులు




ఆత్మకూరు, మేజర్ న్యూస్ : బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ను జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రాప్తాడు నియోజకవర్గం ప్రజలకు, ఆత్మకూరు మండల ప్రజలకు, తేదేపా కుటుంబ సభ్యులకు, టిడిపి అనుబంధ సంఘ నాయకులకు, టిడిపి కుటుంబ సభ్యులకు మండలంలోని అధికారులకు ముఖ్యంగా మహిళా సంఘం సభ్యులకు, వెలుగు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు అని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు తెలిపారు.

## డిప్యూటీ సీఎంకు జనసేన సమన్వయకర్త వాసగిరి మణికంఠ వినతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను గుంతకల్లు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త వాసగిరి మణికంఠ హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పట్టణంలోని స్పిన్నింగ్ మిల్లు కార్మికుల వీఆర్ఎస్ బకాయిలు, తదితర అంశాలపై పవన్ కు వినతి పత్రం అందజేశారు.

## శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ ఇండక్షన్ ప్రోగ్రాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు డిగ్రీ స్థాయిలో చదువుతోపాటు మంచి నడవడిక, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని వక్తలు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్ ప్రథమ సంవత్సరం 25-26 విద్యా సంవత్సరం నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ పి గోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు మరియు వివిధ విభాగ అధిపతులు పాల్గొని మాట్లాడారు. ఏకాగ్రత, అంకితభావం, పట్టుదల, సమయపాలన, విద్యార్థుల లక్ష్యసాధనలకు ముఖ్య అంశాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై కళాశాల నియమాలను పాటిస్తూ అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని వారు అకాంక్షించారు. తద్వారా సమాజానికి, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు తమ కోర్సులను పూర్తి చేసిన తర్వాత కళాశాలలో నిర్వహించే క్యాంపస్ ప్లేస్ మెంట్ తో పాటు వివిధ నియామకాల అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కోర్స్ ప్రాధాన్యత, వాణిజ్య శాస్త్ర విద్యార్థులకు పెరుగుతున్న ఉద్యోగ అవకాశాల గురించి విలువైన సమాచారాన్ని అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేశారు. బీకాం విద్యార్థులు తమ, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అమీర్, కంప్యూటర్ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె నటరాజ్, తెలుగు విభాగాధిపతి బసేట్టి క్రిష్ణయ్య అధ్యాపకులు కృష్ణానంద, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ సుహాసిని, వాణిజ్య శాస్త్ర విభాగం సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఇమాం హుస్సేన్‌కు సత్కారం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన పార్టీ అనంతపురం నగర ప్రధాన కార్యదర్శి అయిన ఇమాం హుస్సేన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బుధవారం ఆ పార్టీ నాయకులు సాయికృష్ణ యాదవ్, సిద్ధు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డైరెక్టర్ ఇమాం హుస్సేన్ భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులతో సంభవించే ఆరోగ్య సమస్యలపై అవగాహన అవసరం

### స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ శివ కిషోర్



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** వాతావరణ మార్పులతో సంభవించే ఆరోగ్య సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కలిగి ప్రజలను వాటి పట్ల అప్రమత్తం చేయాలని క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ ప్రోగ్రాం బృందం ( స్వస్తి ) మేనేజర్ శివ కిషోర్ తెలిపారు. స్వస్తి వేదిక అసోసియేట్ మేనేజర్ తన్మయి, కమ్యూనికేషన్ అసోసియేట్ ఇవన తో కలిసి స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ శివ కిషోర్ బుధవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, ఏఎన్ఎం, ఆశా, ఎం ఎల్ హెచ్ పి లకు వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందితో గ్రామంలో ప్రజల ఆరోగ్య స్థితిగతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు సిబ్బంది క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్లి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. వాతావరణ సంబంధిత ఆరోగ్య అవసరాలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు తెలుసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం లు పలు అంశాలను స్వస్తి బృందాన్ని సంప్రదించి వారి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, ఎం ఎల్ హెచ్ పిపి భారతి, ఏఎన్ఎం లు జ్యోతి, లక్ష్మి, రాజేశ్వరి, స్టాఫ్ నర్స్ సుజాత, ఫార్మసిస్ట్ రామచంద్ర, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్, సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిన తెలుగు తమ్ముళ్లు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని ధర్మతేజ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపాలిటీలోని 21వ వార్డు పాత ఎస్సీ కాలనీ అధ్యక్షుడు బిరిల నాగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నూర్ మహమ్మద్, మాజీ వర్డ్ అధ్యక్షులు కటిక హనుమంత రాయుడు సంయుక్తంగా అనంతపురం జిల్లా కేంద్రంలో జరగబోవు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ విచ్చేయుచున్న భారీ బహిరంగ సభకు వార్డ్ ప్రజలను పెద్ద ఎత్తున తీసుకుపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు 21వ వార్డు యువత బెరిల రాజు, మిత్రబృందం భారీ ఎత్తున కార్యకర్తలు, మహిళా సంఘాల ఆర్పీలు వార్డులోని మహిళలు హాజరు కావడం జరిగింది.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు భారీ ఎత్తున హాజరైన జనసైనికులు



**యాడికి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వేదికగా జరిగిన సూపర్ హిట్ సూపర్ సిక్స్ సభకు యాడికి మండల వ్యాప్తంగా ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. మండల కన్వీనర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్థాపించిన రోజు నుండి హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే 80 శాతం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజాప్రభుత్వం అనిపించుకుందని అన్నారు. రాబోయే కాలంలో మిగిలిన పథకాలన్నీ అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన శాఖలన్నింటినీ సమర్థవంతంగా పోషిస్తున్నారని ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య భీమా తీసుకురావడం వల్ల ఎంతోమందికి మేలు జరుగుతుందని, నిత్యం ప్రజా క్షేమం గురించి ఆలోచించే పవన్ కళ్యాణ్ వెంట నడవటం గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జాకీర్, ప్రధాన కార్యదర్శులు మధు ఆచారి, నాగభూషణం, వెంకటేష్, దస్తగిరి, మార్కెట్ యార్డు కమిటీ మెంబర్ అబ్దుల్ రహీమాన్, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## భైరవానితిప్ప ప్రాజెక్ట్ ఈ ఏడాదిలోనే నీళ్లు ఇస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహరంగ సభలో మన కళ్యాణదుర్గం నియోజకవర్గానికి నీళ్లు ఇచ్చేందుకు అనుమతులు ఇస్తామని అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్ట్ ఏ, బీ, సీ ద్వారా ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు నీళ్లు తీసుకు వచ్చేందుకు ఈ ఏడాది ఫోకస్ చేసి తప్పకుండా పూర్తి చేసి నీళు ఇస్తామని హామీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభకు తరలి వెళ్లిన కల్యం తెదేపా నాయకులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభకు హీరేహాళ్ మండల వ్యాప్తంగా తెదేపా తమ్ముళ్ళు తరలి వెళ్లారు.. ఈ నేపథ్యంలో మండలంలోని తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి కల్యం తిప్పేస్వామి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు... ఈ కార్యక్రమంలో పంకు పరమేశ్వర, మాజీ సర్పంచ్ పరమేష్, పంచర్ గంగన్న ,జయరాం, హనుమేష్, మహేష్ తదితరులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## రఘురామరాజును సత్కరించిన టీడీపీ నేతలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**అనంత వేదికగా నిర్వహించిన సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ మహా సభకు హాజరైన ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజును టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు తాడాల నాగభూషణం, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, కుంచపు కార్తీక్, సుధాకర్, భాష, రామంజి, వెంకటేశు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు...

### ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో తనకు ఏపీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు డిప్యూటీ సీఎంకు పత్తి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబును అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### కళ్యాణ్‌దుర్గం అభివృద్ధికి సహకరించండి... ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. గత 15 రోజుల నుండి సూపర్ సిక్స్ బహిరంగ సభకు కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, బృందం శ్రమించిందని జిల్లా నాయకులు ఉపముఖ్యమంత్రికి తెలుపగా, బహిరంగ సభలో సురేంద్రబాబును పవన్ కళ్యాణ్ అభినందించారు. అనంతరం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తో మాట్లాడుతూ... కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రహదారులు, విద్యుత్, పంచాయతీ, తదితర సమస్యలను ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు , కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కోరారు.

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ సూపర్ హిట్.. విజయోత్సవ సభలో పాల్గొనేందుకు అనంతపురం విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన జిల్లా కార్యదర్శి మన్నల ముత్యాలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



## రాష్ట్ర అభివృద్ధికి నాలుగు స్తంభాలు

▸▸ మొదటి పేజీ తరువాయి



అని తెలిపారు. అలాగే యువ నాయకులు నారా లోకేష్ యువతకు ఉద్యోగ కల్పనకు అభివృద్ధి వైపు బాటలు వేస్తున్నా రని అన్నారు. అలాగే రాష్ట్ర భవిష్యత్తు కోసం రాజకీయంగా యువత ముందుకు జేసీ పిలుపునిచ్చారు.

### ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ని సన్మానించిన ఎమ్మెల్యే జేసీ

అనంతపురం జిల్లాలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సభా వేదికపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు శాలువా కప్పి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను శాలువా కప్పి సన్మానించారు.

## అవినీతి "శోభ"యమానం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

"మేజర్ న్యూస్" వరుస కథనాలతో ఉలిక్కి పడుతున్న దేవాదాయ శాఖ అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు జూలై 17న కుళ్లాయి స్వామి క్షమించు అంటూ "మేజర్ న్యూస్" ప్రచురించింది. ఆ కథనంపై అన్ని వర్గాల ఆ నియోజకవర్గ ప్రజల నుండి భక్తాదుల నుండి విశేష స్పందన లభించింది. ఆ తర్వాత అక్కడ ఏం జరుగుతుందో అన్న విషయాలను "మేజర్ న్యూస్" బృందం ఆరా తీయగా మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ సమాచారం ఆధారంగా జూలై 24న పర్యవేక్షణ ఛీ ఛీ అంటూ మరో కథనం, ఆగస్టు 9న గూగూడులో గూడుపుఠాణి, ఆగస్టు 16న గూగూడు గూడు పుఠాణిలో కథానాయకులు ఎవరో? అంటూ మరో కథరాన్ని ఇలా వరుసగా "మేజర్ న్యూస్"నేటి దినపత్రిక సూర్య అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం సేకరిస్తూనే భక్తాదుల్లో చైతన్యం నింపుతూ ఆ శాఖ ఉన్నతాధికారులు చెల్లించేలా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే ఆ శాఖలో తామంతా ఒకటే అన్నట్లుగా కొందరి వ్యవహారం కారణంగా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా గోచరిస్తుంది. కనుమరుగవుతున్న స్వామి ఆస్తులు, ఆదాయానికి కూడా కన్నాలు గూగూడు కుళాయి స్వామికి సంబంధించి భక్తులు సమర్పించిన భూ"దానాలు కనుమరుగు చేయడమే లక్ష్యంగా కొందరు తమ వ్యక్తిగత ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు హరింప చేస్తున్నారని స్పష్టంగా కొన్ని సర్వే నెంబర్లతో పాటు ఆ విలువైన భూములను "మేజర్ న్యూస్" కథనాల రూపంలో పొందపరిచింది. అయితే ఆ దేవాలయం ఈవో శోభ మాత్రం


గూగూడులో భో'మాయ'!
స్వామివారికి భూదానాలు.. వారికి ఫలహారాలా?
కంచికి చేరిన హుండీ గల్లంతు
భూదానాలు ఎవరికి ఫలహారాలు?


సూర్య
17 Jul 2025 - Page 17
కుళ్లాయిస్వామి క్షమించు!!


సూర్య
16 Aug 2025 - Page 4
గూగూడు గూడుపురాణిలో
కథా నాయకులెవ్వరో?

స్వామి ఆస్తులు అన్నీ ఉన్నాయి ఎక్కడికి పోలేదంటూ కాకమ్మ కబుర్లు చెబుతూనే అందునుండి వచ్చే లీజు ఆదాయం ఒకపక్క మేస్తూనే , మరోపక్క మొదటికే మోసం అన్నట్లుగా ఆ విలువైన స్థలాల కనుమరుగుకు చేయూతనందిస్తుందని సమాచారం. ఇదే కాక స్వామివారికి సంబంధించిన పలు వాణిజ్య సముదాయాల్లోని అద్దెలను సైతం మూడో కంటికి తెలియకుండా ఎక్కువను తక్కువగా చూపుతూ అందిన కాటికి హాం ఫట్ స్వాహా పర్వాన్ని ఆమెతో కలిసి వచ్చే ఆ టీమ్ సహకారంతో చేస్తుందన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### విచారిస్తాం.. తప్పు చేసి ఉంటే చర్యలు తప్పవు

గూగూడు కుళాయి స్వామి దేవాలయం జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆ శాఖ రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు "మేజర్ న్యూస్"ఫోన్లో సంభాషించగా తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని, దేవాలయానికి సంబంధించిన ఏ సమాచారం అడిగినా మీడియా వారికి ఇవ్వాల్సిందేనని, అందులో దాచడానికి ఏమీ లేదని అట్లు ఇవ్వని పక్షంలో ఆ అధికారిణిపై తమ శాఖ పరంగా కూడా చర్యలకు ఉపక్రమిస్తామని ఈ సందర్భంగా ఆ శాఖ ఉన్నతాధికారులు "మేజర్ న్యూస్"కు తెలియజేశారు.

# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఇచ్చిన ఆరు ప్రధాన హామీలను విజయవంతంగా అమలు చేయడంతో ప్రభుత్వం అనంత వేదికగా విజయోత్సవ నిర్వహించ తలపెట్టింది. గతవారం పది రోజులుగా జిల్లా యంత్రాంగం తో పాటు మంత్రివర్గం, అనంతపురం శాసనసభ్యులు, జనసేన నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత ఐదు రోజులుగా మంత్రులు జిల్లాలోనే తిష్ట వేసి వరుస సమీక్షలు జరిపారు. పటిష్ట ఏర్పాట్ల నడుమ బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన విజయోత్సవ సభకు జిల్లా నుంచే కాకుండా రాయలసీమ వ్యాప్తంగా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కనుచూపు మేరలో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. అనుకున్న దానికంటే అంతకుమించి సభ సక్సెస్ కావడంతో కూటమి శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

### ఆకట్టుకున్న ప్రజా ప్రతినిధుల ప్రసంగాలు..

సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభా వేదికను అతిరథ మహారథులు అలంకరించగా.. ప్రజా ప్రతినిధుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఎమ్మెల్సీలు, టిడిపి బిజెపి జనసేన రాష్ట్ర జిల్లా అధ్యక్షులు కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల ప్రగతి గురించి సవివరంగా వివరిస్తూనే వైసిపి పై అవకాశం వచ్చినప్పుడల్లా పదునైన పదజాలంతో నిప్పులు చెరిగారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకేసారి వేదిక పైకి రావడంతో దద్దరిల్లిన ప్రాంగణం..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకేసారి వేదిక పైకి రావడంతో ఈలలు కేకలు హర్షధ్వానాల మధ్య ప్రాంగణం దద్దరిల్లింది. అభిమాన నేతలను చూసిన ఆనందంలో కార్యకర్తలు దిక్కులు పీకటిల్లెల నినాదాలు చేశారు.

### భద్రత చర్యలు చేపట్టడంలో జిల్లా ఎస్పీ బేష్.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన డిజిపి..

అనంతపురం వేదికగా రాష్ట్రస్థాయి విజయోత్సవ సభను నిర్వహించడంతో రాష్ట్ర దారులన్ని అనంత వైపే చేరుకున్నాయి. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో పాటు పెద్ద సంఖ్యలో రాష్ట్ర కేంద్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చైర్మన్లు డైరెక్టర్లు రావడంతో భద్రత చర్యలు పెద్ద సవాలుగా మారాయి. అయితే జిల్లా ఎస్పీ జగదీష్ పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టడంతో అందరిచేత బేష్ అని మన్ననలు పొందుతున్నారు. రాష్ట్ర డిజిపి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విజయోత్సవ సభ విజయవంతంగా ముగిసింది.

### ఇది రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న ప్రేమ.. ముఖ్యమంత్రి చంద్రబాబు.



- సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోవత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యేందుకు అండగా నిలిచిన అన్నదాతకు, స్త్రీశక్తులకు, యువకిషోరాలకు వందనం అన్నారు.
- ఈ సభ రాజకీయాల కోసం, ఎన్నికల కోసం ఓట్ల కోసం కాదు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ సభ అన్నారు.
- సూపర్ సిక్స్ పథకాలను- సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నాం.
- నేపాల్ దేశంలో ఆందోళనలు జరుగుతున్నాయి. అక్కడ మన తెలుగువాళ్లు 200 మంది చిక్కుకు పోయారు.
- వారిని స్వస్థలాలకు తిరిగి తీసుకురావడానికి మంత్రి లోకేష్ కి బాధ్యతలు అప్పగించాం.
- ఆయన రియల్ టైమ్ గవర్నెన్సులో ప్రతీ క్షణం సమీక్షిస్తూ చిక్కుకు పోయిన వారిని వెనక్కు రప్పించే ప్రయత్నంలో ఉన్నారు.
- సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు. బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడం అన్నారు. 57 శాతం మంది ప్రజలు ఓట్లేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. 164 సీట్లు కూటమికి ఇచ్చి ప్రతిపక్షానికి హెూదా కూడా లేకుండా చేశారు.
- గత పాలకులు ప్రజా వేదికను కూల్చి వేతతో విధ్వంసం మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టింది. అవినీతి అక్రమాలు, అప్పులు, తప్పుడు కేసులతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు.
- పెట్టుబడుల్ని తరిమేసి పరిశ్రమలు రాకుండా చేశారు. 93 పథకాలను నిలిపేశారు. పేద, మధ్యతరగతి జీవితాలను మార్చేందుకు సూపర్ సిక్స్ గా హామీ ఇచ్చాం. అధికారంలోకి రాగానే ఈ పథకాలను సూపర్ హిట్ చేశాం.
- సూపర్ సిక్స్ అంటే అవహేళన చేశారు పెన్షన్ల సూపర్ సిక్స్ పై నాడు వాళ్లు ఏమన్నారో గుర్తుందా..?

### సూపర్ సిక్స్ అంటే హేళన చేశారు.

- పింఛన్ల పెంపు అంటే అసాధ్యం అన్నారు... పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు.
- మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారు.
- కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది.
- రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. మనకు అన్నంపెట్టేది అన్నదాత.
- రైతన్నకు అండగా ఉండేందుకే అన్నదాత సుఖీభవ పథకం తెచ్చాం.
- కేంద్రంతో కలిసి ఏడాదికి 3 విడతల్లో రూ. 20 వేలు ఇస్తామన్నాం.
- తొలి విడతగా ఇప్పటికే రూ. 7 వేలు ఇచ్చాం. 47 లక్షల మంది రైతులకు రూ. 3,173 కోట్లు జమ చేశాం. నీళ్లిచ్చాం... మైక్రో న్యూట్రియంట్స్ ఇచ్చాం... మార్కెట్ గిట్టుబాటు ధర వచ్చేలా చేశాం.
- ఏ రైతుకూ యూరియా కొరత రాకుండా నేను చూసుకుంటాను.
- ఎంత యూరియా కావాలో అంతే వాడండి.
- కేంద్రాన్ని అడిగిన వెంటనే యూరియా ఇచ్చారు.
- ఆర్థిక కష్టాలున్నా...అండగా నిలిచాం కాబట్టే 'అన్నదాత సుఖీభవ' సూపర్ హిట్.
- పేదవాడి ఆకలి తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు పెట్టాం.
- వీటి ద్వారా ఇప్పటివరకు 5.60 కోట్ల భోజనాలతో కడుపు నింపాం. ఇంతకంటే ఆనందం ఏముంది.?
- గత ప్రభుత్వం పేదల పొట్టకొట్టి.. అన్న క్యాంటీన్లను మూసేసింది.
- ఆటో మిత్ర కింద ఆటో డ్రైవర్లకు రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ఎన్నికల్లో చెప్పాం... ఎన్ని కష్టాలున్నా చేస్తాం.
- ఇదీ పేదలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ అన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించాం. 1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయన్నారు.

## కోర్టులో కేసు ఉండగా రాష్ట్ర నాయకులమని ఎలా చెబుతారు

### - నర్సింగ్ అసోసియేషన్ మాజీ సభ్యురాలు మంజుల

అనంతపురం, మేజర్ న్యూస్ : నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఈ నెల 12న అనంతపురంలో నిర్వహించే కార్యక్రమానికి ఎలా హాజరవుతారని నర్సింగ్ అసోసియేషన్ మాజీ సభ్యురాలు మంజుల మండిపడ్డారు. గత ఏడాది అక్టోబర్ లో జరిగిన రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికకు సంబంధించి కోర్టులో వ్యవహారం కొనసాగుతుందని దీనిపై కోర్టు హియరింగ్ వచ్చేవారం ఉందన్నారు. కోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర బాడి సభ్యులుగా జిల్లాలో జరిగే సమావేశానికి ఎలా హాజరవుతారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నిక గత ఏడాది గందరగోళంగా కొనసాగిందన్నారు. కనీసం ఎన్నిక జరగకుండా ఏకగ్రీవంగా ఎన్జీవో మరియు కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ అంశానికి సంబంధించి తాను కోర్టులో కేసు వేశానని తెలిపారు. కోర్టులో హియరింగ్ తీర్పు వెలువడకుండా ఇష్టానుసారంగా తాము రాష్ట్ర సభ్యులమని ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సభ్యులమని వస్తే సమావేశాన్ని అడ్డుకుంటానని ఆమె తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎలాంటి రాష్ట్ర అసోసియేషన్ అందుబాటులో లేదన్నారు. దీనిపై కోర్టు ఉత్తర్వులను ఆధారంగా చేసుకోవాలన్నారు. అసోసియేషన్ బైలాస్ ను పూర్తిగా తప్పుదోవ పట్టించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విజయోత్సవ సభకు తరలిన కూటమి నాయకులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు పుట్టపర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తరలి వెళ్లారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి, నిడిమామిడి, వెంగళమ్మ చెరువు, బీడుపల్లి పంచాయతీల నుండి జనం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. పెడపల్లి శ్రీ రామ్ నాయక్, వెంగళమ్మచెరువు , శ్రీరామ్ రెడ్డి, బీడుపల్లి మారుతి, పుట్టపర్తి జయ ప్రకాష్, కొట్లపల్లి రామయ్య ,రాజు వారి పల్లి బుగ్గపల్లి విజయ్ కుమార్, నాగరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జనం తరలివెళ్లారు.

## పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగుల పదోన్నతి పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పంచాయతీ రాజ్ శాఖలో దాదాపు పదివేల మంది ఉద్యోగులైన ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లకు, సీనియర్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి పదోన్నతులు కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిం రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. పదోన్నతుల ద్వారా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



కదిరి, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధిలోని మటుకుపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటా జరుగు తున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో పోలప్ప, ఈఓ ఆర్డి మునాప్ లు పరిశీలిం చారు. అక్కడికి ప్రజలతో ఎంపీడీవో మాట్లాడుతూ ఇళ్ల లోని చెత్తను తప్పనిసరిగా గ్రీన్ అబాసిడర్లకు ఇవ్వాలని, తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బయట ప్రదేశాలలో వేస్తున్న హోటల్ యజమాను లకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. అనంతరం ఎస్ డబ్ల్యు పిసి షెడ్యూల్ పరిశీలించారు. గ్రామపంచాయతీ ఎస్ డబ్ల్యు పిసి షెడ్ నందు వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్తాన్, నాయకులు చంద్ర, మనోహర్ ,జయచంద్ర, విజయ్, ప్రకాష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలపై మంత్రికి వినతి



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రానికి చేరుకున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అంగన్వాడీ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగు నాడు అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో మంత్రికి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. జీతాలను పెంచాలని కోరారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి తమను ఆదుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వీణ, జమున, లక్ష్మీనరసమ్మ, రుక్మిణమ్మ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభ సక్సెస్

### - అనంత రూరల్ మండలం నుంచి భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

### - స్వచ్ఛందంగా సభకు పెద్ద ఎత్తున విచ్చేసిన మహిళలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంత నగర శివారులోని శ్రీనగర్ సమీపంలో కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనపై బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభకు అనంతపురం రూరల్ మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు... పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, కాలనీలు నుంచి ఏర్పాటు చేసిన వాహనాలలో వేలాదిమంది తరలి వెళ్లారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో.. ముఖ్యంగా తల్లికి వందనం పథకం, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలుచేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంపై.. మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలు సభకు స్వచ్ఛందంగా.. ఉత్సాహంగా తరలి వెళ్లడం ఎక్కడ చూసినా కనిపించింది. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభ కు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాకతో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. సభ సక్సెస్ కావడంతో... వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో కూడా మాకు ఇక తిరుగు ఉండదని.. టిడిపి మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ విష ప్రచారం

### - సూపర్ సిక్స్ సభ సక్సెస్ జగన్‌లో భయం పుట్టుకొచ్చింది - మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజల దృష్టిని మరల్చేందుకు జగన్ విష ప్రచారానికి నాంది పలుకుతున్నారని ఆయన ఎన్ని విష ప్చారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో జరగనున్న కూటమి ప్రభుత్వ 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' సభ విజయాన్ని అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారని ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధిక స్థాయిలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తుండటంతో వెన్నులో వణుకు పుట్టిన జగన్ రెడ్డి, అసత్యాలు, విషప్రచారం, వక్రభాష్యాలకు దిగజారారని మంత్రి తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా, పిపిపి విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం మరియు హైబ్రిడ్ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకంపై జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తప్పుదోవ పట్టించేవని మంత్రి సత్యకుమార్ ఖండించారు. "తన పాలనలో చేసిన నిర్వాకాల ఫలితంగా నేడు కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణానికి వెళ్లాల్సి వచ్చింది. నాలుగేళ్లపాటు కేవలం రూ.1,450 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన జగన్ రెడ్డి, మిగిలిన రూ.7,000 కోట్ల ఖర్చును 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే పూర్తి చేయాలని విమర్శించడం, 'తనకో నీతి, ఇతరులకో వేరొకటి' అన్నట్లుగా ఉందని" మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో చేసిన నిర్వాకం వల్ల 2024-25 విద్యా సంవత్సరానికి పాడేరు వైద్య కళాశాలలో 100 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 2023-24లో మౌలిక సదుపాయాల లేమి కారణంగా జాతీయ వైద్య సంఘం పూర్తి స్థాయి ప్రవేశాలకు అనుమతి ఇవ్వలేకపోయిందని, దీని బాధ్యత పూర్తిగా జగన్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. అంతేకాక, పులివెందుల, మార్కాపురం, మదనపల్లి, ఆదోని వైద్య కళాశాలల నిర్మాణంలో జగన్ రెడ్డి తీవ్రమైన వివక్ష చూపారని మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం ప్రకారం, రూ.2.5 లక్షల వరకు బీమా కంపెనీ ద్వారా చెల్లించబడుతుందని, ఆపై రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ప్రభుత్వమే భారం భరిస్తుందని మంత్రి వివరించారు. అయినప్పటికీ, "కూటమి ప్రభుత్వం బీమా మొత్తాన్ని రూ.25 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు తగ్గించింది" అంటూ జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతో ఉన్నాయని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుతం డాక్టర్ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అందిస్తున్న 3,257 వైద్య సేవలు హైబ్రిడ్ విధానంలో కూడా యథావిధిగా కొనసాగుతాయని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, కూటమి ప్రభుత్వం లక్ష్యాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తుందని సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం నగర శివారులోని చాకలి ఐలమ్మ కాలనీలో రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఐలమ్మ వర్ధంతి జయంతి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, ఐలమ్మ కాలనీ కార్యదర్శి నాగరాజు ,నగర అధ్యక్షులు టిసి భూషణ, గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ ,గంగమ్మదేవాలయ అధ్యక్షుడు చిన్న నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, పెద్దన్న, సీనా పోతులయ్య, నాగేంద్ర, నాగేంద్ర, సీనా, పాండు మల్ రాయుడు, పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన జనసేన బడిశం మహేష్..



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ జనసేన వ్యవస్థాపక అధ్య క్షులు, కూటమి ప్రభు త్వం నిర్వ హించిన సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్యక్రమం లో భాగంగా అనంతపురంలో జరిగే సమావేశానికి జనసేన అధ్యక్షులు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకావడంలో భాగంగా పుట్టపర్తి విమానాశ్రయంలో కలసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుష్ప గుచ్ఛం ద్రుశ్యాలువతో అభినందించినట్లు జనసేన పార్టీ నల్లమాడ మండల కన్వీనర్ బడిశం మహేష్ తెలిపారు. కూటమి నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లి తమ అభిమాన నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలియజేయడంతో ఎనలేని సంతోషం కలిగిందని వివరించారు. భవిష్యత్తులో పార్టీ కోసం సాయి శక్తుల కృషిచేసి జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయనున్నట్లు వివరిం చినట్లు తెలిపారు.

# "క్లెప్టోక్రసీ గ్యాంగ్"ను రాజకీయంగా భూస్థాపితం చేయాల్సిందే!

- గత ఐదేళ్ల వైసీపీ పాలన ప్రజల హక్కుల దోపిడీ
- యూనివర్సల్ హెల్త్ పాలసీతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సంరక్షణ
- సూపర్ సిక్స్ విజయోత్సవ సభలో మంత్రి సత్యకుమార్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** క్లెప్టోక్రసీ గ్యాంగ్ ను రాజకీయంగా భూస్థాపితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలో బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్‌సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తరువాత అభివృద్ధి దిశగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రి తెలిపారు. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తూ, పోలవరంను పూర్తి చేయడం, రాజధానిని నిర్మించడం, ఎక్స్‌ప్రెస్‌వేలు, పోర్టులు, రోడ్లు నిర్మించడం వంటి భారీ ప్రాజెక్టులు వేగంగా అమలు అవుతున్నాయని మంత్రి వివరించారు. "సంక్షేమం %-% అభివృద్ధి సమాంతరంగా నడుస్తూ, లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది కూటమి ప్రభుత్వం" అని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ఉచిత వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వైద్య విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించడానికి కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ క్లెప్టోక్రసీ గ్యాంగ్ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ ఈ రాష్ట్ర ప్రజలు వారిని బట్టబయలు చేశారు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. విరోధులుగా మారిన క్లెప్టోక్రసీ గ్యాంగ్, మాయమశ్చీంద్రులు, మారీచులను రాజకీయ భూస్థాపితం చేయాల్సిన సమయం వచ్చిందనీ ఆయన పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు భారీగా తరలిన తెదేపా శ్రేణులు



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** పరిటాల శ్రీ రామ్ పిలుపుతో అనంతపురం లో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తాడిమర్రి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి తెదేపా శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఉదయం నుంచే మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వాహనాలలో, ప్రత్యేక బస్సులలో సమావేశ ప్రాంగణానికి పయనమయ్యారు. కూటమి పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం, మార్పు కోసం చోటుచేసుకున్న జాగ్రత్త, నాయకుల పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనిపించాయి. గ్రామ స్థాయిలో , మండల స్థాయిలోనూ ప్రజలు చురుకుగా పాల్గొనడం, పెద్దఎత్తున తరలివెళ్లడం విశేషంగా నిలిచింది.సభ ప్రాంగణంలో తాడిమర్రి మండలానికి చెందిన కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొని, నినాదాలతో సభ వాతావరణాన్ని మరింత ఉద్వేగభరితంగా మార్చారు. జై తెలుగు దేశం , జై జై తెలుగు దేశం అనే నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష వర్ధన్ మాట్లాడుతూ ఈ తరహా ప్రజా హాజరు చూస్తే, తాడిమర్రి మండల ప్రజలు వచ్చే స్థానిక ఎన్నికల్లో ఏది కావాలో స్పష్టంగా తెలియజేశారన్నారు. కూటమి శ్రేణులు ఒకతాటిపై ఉండట ం, నాయకత్వంపై ఉన్న నమ్మకం సభ ద్వారా మరోసారి నిరూపితమైందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ కుచి రాము , తెదేపా నాయకులు అల్లే పక్కీర రెడ్డి , వినోద్ కుమార్ ,మురళి, కుల్లాయి రెడ్డి , రవీంద్ర రెడ్డి ,రంగయ్య, బాస్కర్ గౌడ్ , గణేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కలకలం





**పాముల సంచారంతో వైద్య సిబ్బంది బెంబేలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున పాము ( కొండచిలువ ) కల కలం లేపింది. ఆరోగ్య కేంద్రంలోకి పాము ప్రవేశించడంతో అక్కడ సేవల్లో ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బంది భయంతో వణికిపోయారు. దేన్నో ఆహారంగా మింగిన పాము చీకట్లో ఆసుపత్రిలోకి ప్రవేశించడంతో రాత్రి విధుల్లో ఉన్న ఆరోగ్య సిబ్బంది భయం భయంగా బయటికి పరుగులు తీశారు. పాము మత్తులో ఉండడంతో అక్కడ విధుల్లో ఉన్న నైట్ వాచ్మెన్ దాన్ని చంపేశారు. దీంతో ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఆసుపత్రి తరచు పాములకు నిలయంగా మారిందని, ఇక్కడ సేవలు అందించాలంటేనే భయంగా ఉందని డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది వాపోతున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనంలో ఇంకెన్నాళ్లు వైద్య సేవలు అందించాలని, వీలైనంత త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి కేంద్రాన్ని మార్చాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రిజర్వేషన్లలో మాదిగలకు సమన్యాయం చేయాలి

- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లలో మాది గలకు సమన్యాయం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం మాదిగలకు రిజర్వేషన్లు సమన్యాయంగా చేయాలని గత ఎన్నికల్లో వెంకటేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ... చంద్రబాబు గెలుపు కోసం పనిచేసిన ఘనత వెంకటేశ్వరరావు వర్గానికే చెందుతుందన్నారు. నవంబర్ లో విజయవాడ జింకన్న గ్రౌండ్ లో నిర్వహించే మహోద్యమ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పెనుగొండ నరసింహుడు, తప్పిట హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీమంతానికి హాజరై ఆశీర్వదించిన మాజీ మార్కెట్ చైర్మన్ బికే హరి

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని పాళ్లూరు గ్రామంలో శ్రావణి సీమంతంకు హాజరైన కళ్యాణదుర్గం నియోజకవర్గం మాజీ మార్కెట్ చైర్మన్ భర్త బికె హరి వెళ్లి శ్రావణి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు చల్ల మారుతి, యువ నాయకుడు టైలర్ శ్రీను, గొల్లపల్లి చిక్కన బళ్లారి నాగరాజు, వడ్డే నాగరాజు, 20వ ప్రధాన కార్యదర్శి కటిక మని తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ చొరవ

- సభకు తరలివచ్చిన జనాలకు పండ్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు పంపిణీ
- 2 రోజులపాటు శ్రమించిన పరిటాల శ్రీరామ్ టీం- -
- లక్షన్నర మందికి సొంత ఖర్చులతో పంపిణీ





**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** అనంతపురం వేదికగా జరుగుతున్న సూపర్ సిక్స్–సూపర్ హిట్ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ చొరవ చూపారు. ఎండ వేడిమి ఎక్కువ గా ఉన్న నేపథ్యంలో జనం ఇబ్బంది పడకుండా తగిన సాయం అందించేలా ఏర్పాట్లు చేశారు. సభకు భారీగా తరలివస్తున్న జనం కోసం పరిటాల కుటుంబం తరపున లక్ష యాభై వేల మందికి సరిపడేలా 4రకాల పండ్లు, వాటర్ బాటిళ్లు, బిస్కట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తన సొంత ఖర్చులతో వీటిని శ్రీరామ్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు శ్రీరామ్ టీం శ్రమించి వీటిని ప్యాక్ చేశారు. సభా వేదిక చుట్టుపక్కల ప్రాంతంలో వాహనాల పార్కింగ్ వద్ద 15 బృందాలను ఏర్పాటు చేసి వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీరామ్ చొరవను ప్రత్యేకంగా అభినందించారు.

## భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు..



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలల అయిన సందర్భంగా అనంతపురంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది .ఈ మహాసభకు రామగిరి మండలంలో ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో మహిళలు తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ సహకారంతో మండల వ్యాప్తంగా తమ అభిమాన నాయకుడిని చూసేందుకు భారీగా తరలి వెళ్లారు. ఈ మహాసభకు తరలి వెళ్లిన కార్యకర్తలకు పరిటాల కుటుంబం వాటర్ బాటిల్ , బిస్కెట్స్,అన్నదానాన్ని నిర్వహించడం విశేషం.

## సూపర్ సిక్స్ సభకు భారీగా తరలిన తెదేపా నాయకులు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులో కూటమి ప్రభుత్వం బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు మండల తెదేపా నాయకులు , మహిళలు , కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండల కన్వీనర్ పంపు కొండప్ప తెదేపా ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తెదేపా నాయకులు సభకి వెళ్లిన వారందరికీ భోజన సదుపాయం త్రాగునీరు సిద్ధం చేసి అందించారు. దగ్గుపాటి శ్రీను ఆధ్వర్యంలో 500 మందికి భోజన సదుపాయం కల్పించారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లి సూపర్ సిక్స్ ప్రోగ్రాం ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బెలుగుప్ప మండలం నుంచి తరలి వెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం నుండి వేలాది మంది నాయకులు కార్యకర్తలు మహిళలు అనంతపురంలో ఇంద్రప్రస్థ మైదానంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి (బహిరంగ సభకు) తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బెలుగుప్ప మండలం నుండి 60 బస్సులు, 11 బొలెరోలు, 56 సొంత వాహనాలలో నాయకులు మహిళలు కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరిగిందని అందులో భాగంగా బెలుగుప్ప గ్రామం నుండి దాదాపు 11 బస్సుల్లోతరలి వెళ్లారని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య తెలిపారు. అంతేగాక సొంత వాహనాలలో కూడా చాలామంది నాయకులు కార్యకర్తలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లడం జరిగింది.

## పాత బత్తలపల్లిలో పొలం పిలుస్తోంది



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాత బత్తలపల్లి గ్రామం నందు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్ నిర్వహించారు. వేరుశనగ పంట పొలాలను పరిశీలించి పంటలపై వచ్చు వివిధ రకాల వ్యాధుల పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని పంటలకు చీడపీడల సోకిన వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధి కారుల సిబ్బందిని సంప్రదించి, నివారణ ఉపాయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. అదే విధంగా పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు లోకేష్ నాయక్, అస్లాం, గ్రామ రైతులు ఉన్నారు.

## సూపర్ సిక్స్ భారీ బహిరంగ సభకు తరలిన మండల నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అనంతపురంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహిం చిన సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్య క్రమానికి బుధవారం మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది. మండల వ్యాప్తంగా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు సమావేశానికి తరలి వెళ్లాక.. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిల ఆధ్వ ర్యంలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయగా మండల నాయకులు తరలి వెళ్లడం జరిగింది.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కట్టుబడి గౌస్ లాజమ్‌కు అభినందనలు



కదిరి, మేజర్ న్యూస్ : ఓబులదేవరచెరువు మండలంలోనిఅచ్చమియాపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిని గౌస్ లాజమ్ ను బుధ వారం కదిరి పట్టణం లోని సత్య సాయి జిల్లా ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహిం చారు. కట్టుబడి గౌస్ లాజమ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంపై ఆయనకు శాలువలు కప్పి సత్క రించారు. విద్య, సామాజిక రంగాలలో ఆయన చేస్తున్న కృషికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గౌస్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్ ఖాన్, కదిరి పట్టణాధ్యక్షులు కె.యం.ఆలీ, జిల్లా కార్యదర్శులు చాంద్ భాషా, అబ్దుల్ రజాక్, యం.ఐ.వి (ముస్లిం ఐక్యవేదిక) విద్యార్థి విభాగ నాయకులు యాసిన్ ఖాన్,డిటిఎఫ్ నాయకులు వెంకట చలమయ్య , మడకశిర నాయకులు వసీ మ్ బేగ్ ఒక ప్రకట నలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వురు ముస్లిమ్‌లు పాల్గొన్నారు.

## యూరియాకు బదులు రైతులు నానో యూరియా వినియోగించాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ :వ్యవసాయ పంటలకు మండలంలోని రైతులు యూరియాకు బదులు నానో యూరి యా వినియోగిం చుకోవాలని దీనివలన ఖర్చు తక్కువ దిగుబ డులు ఎక్కువగా రావడం జరుగుతుందని మండల వ్యవ సాయవిస్తర ణ అధికారి కె.వెంకట రంగాచారి తెలిపారు. ముఖ్యంగా రైతులు పంటల సాగు సమ యంలో యూరియా వినియోగాన్ని తగ్గిం చాలని రైతులకు సూచించారు. నానో యూరియా,అర లీటరు ఒక ఎకరంకు సరిపోతుందని తెలిపారు. స్ప్రే మందులు వాడినట్లే పంటలపై స్ప్రే చేయవచ్చున్నారు. మామిడి, వరి, పూల తోటలు, అన్ని రకాల పంటలకు వాడు కోవచ్చు అన్నారు. పెట్టుబడి కూడా తక్కువ గా ఉంటుం దని రైతులకు వివరిం చారు. ఈ కార్యక్రమం లో నల్లమాడ మండల రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ హిట్ కార్యక్రమానికి తరలిన టిడిపి నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్ : అనంతపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు ప్రజాప్రతిని వెళ్లడం జరిగింది. మండల కన్వీనర్ అభిలాష్, జనసేన మండలం అధ్యక్షుడు బాలాజీ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన బస్సు లలో తరలి వెళ్లడం జరిగింది.

# అల్లు గుండులో ఇంటింటా సర్వే

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అలేఖ్య ఆదేశాల మేరకు బుధవారం లోని మండల పరిధి లో అల్లుగుండు గ్రామంలో జ్వర పీడితుల సమాచారం సేకరించి ఇంటింటికి వెళ్లి జ్వర పీడితుల సమాచారం సేకరించి రక్త నమోనాలు సేకరించారు. అలాగే చిరు వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వాటర్ టెస్ట్ చేయడం, ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించి, గ్రూప్ మీటింగులు ఏర్పాటు చేసి, తాగునీటినీ కాచి చల్లార్చి వడపోసి తాగాలని, సాయంత్రం ఇంటి ముందర వేపా కుతో పొగ వేసుకోవా లని, దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని అవగాహన కల్పిం చారు. అలాగే లార్వా సర్వే చేసి దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలు చేపట్టారు. అలాగే నల్లచెరువు సచివా లయం రాగన్న గారి పల్లి నందు కూడా ఇవే కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్య క్రమం నందు



కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ రామచంద్ర రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజులు, మలేరియా సూపర్వై జర్ మహబూబ్ బాషా, వైద్య సిబ్బంది ముస్తఫా, మాధురి, సునీత, యోగేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్, సూపర్ హిట్ విజయోత్సవ సభకు బయలుదేరిన టిడిపి నాయకులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో జరుగుతున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ భారీ విజయోత్సవ సభకు తాడిపత్రి మండల పరిధిలోని పులి పొద్దుటూరు గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పొలిమేర మురళీమోహన్ రెడ్డి,పొలిమేర నారాయణ రెడ్డి, పల్లె కొండా రెడ్డి, పొలిమేర ఓబులనారాయణ రెడ్డి,మదూరు నాగేశ్వర రెడ్డి, ఎ. రామచంద్ర రెడ్డి, జే. సూర్య నారాయణ రెడ్డి, పల్లె సుధాకర్ రెడ్డి, పొలిమేర రామ్మోహన్ రెడ్డి, పల్లె విజయ్ రెడ్డి,జే దేవానంద్ రెడ్డి, చుక్కలూరు తలారి గంగాధర, దూదేకుల మస్తాన్ వలి మరియు దూదేకుల మక్క పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హిట్ కార్యక్రమానికి బయలుదేరిన గౌరవనహల్లి ప్రజలు

పరిగి మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ సూపర్ హిట్ ప్రోగ్రాంలో భాగంగా పరిగి మండలం గౌరవనహల్లి తెలుగుదేశం పార్టీ పరిగి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు కాపు సెట్ల సంజీవరాయప్ప ఆధ్వర్యంలో బుధవారం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమమును విజయవంతం చేయడానికి తరలివస్తున్న గ్రామ ప్రజలు మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు అనంతపురం సూపర్ సిక్స్ సూపర్ హిట్ ప్రోగ్రాం కు కదిలి రావడం జరిగింది జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం సవితమ్మ అక్క నాయకత్వం వర్ధిల్లాలి సవితమ్మ అక్క నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎం సి రామంజి బాలు, మారెప్ప, పూల సంజీవ, మల్లీ ఆదెప్ప, శేఖర్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శ్రీ సత్య సాయి విమానాశ్ర యంలో అధికారులు ఘన స్వాగతం పలి కారు. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక విమానం ద్వారా శ్రీ సత్యసాయి విమానాశ్రయం చేరుకున్నారు. అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొనడానికి ప్రత్యేక విమానం ద్వారా పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శ్రీ సత్యసాయి విమానాశ్రయంకు చేరుకోగా ఆయనకు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎస్పీ రత్న, శ్రీ సత్యసాయి ట్రస్టు ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తదితరులు పుష్ప గుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. విమానాశ్రయంలో అప్పటికే సిద్ధంగా ఉన్న ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఆయన అనంతపురం వెళ్లారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని రజకులంతా కలిసి బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలోని ఎగు వపేట, కుమ్మరిపేట లలోని రజకులందరూ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్య క్రమంలో తలుపుల మండలం అధ్యక్షుడు జివి రమణ, తలుపుల నారాయణ, కుమ్మరిపేట రవి, బోగది, ఆంజనే యులు, ఓబులమ్మ, వాణి, అరుణ ,రమేష్, బాబు, పులి గుండ్ల పల్లి బాబు, సులేకుంపల్లి రామా, రజిక కుటుంబ సభ్యులందరూ కలిసి పాల్గొన్నారు.

## నేడు మాదిగ సంక్షేమ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ జిల్లా పర్యటన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర మాదిగ సంక్షేమ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. ఉండవల్లి శ్రీదేవి గురువారం అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి కుముద బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పుట్టపర్తి విమానాశ్రయంలో ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభకు వెళ్లడానికి పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో అధికారులు, కూటమి నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాదు నుండి నేరుగా ప్రత్యేక విమానంలో పవన్ కళ్యాణ్ 1:30 పుట్టపర్తి చేరుకున్నారు. విమానాశ్రయంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ,టీఎస్ చేతన్, జిల్లా ఎస్పీ వి రత్న, జె సి అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ, పంచాయతీ అధికారి సమత ,ఎక్సైజ్ ఎస్ ఈ గోవింద నాయక్, అటవీ శాఖ అధికారి చక్రపాణి, ఆయనకు సాదర స్వాగతం పలికారు.



అనంతరం అక్కడే వేచి ఉన్న ప్రత్యేక హెలికాప్టర్లో 1: 40 నిమిషాలకు బయలుదేరి అనంతపురం సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్ జె రత్నాకర్, సాయి



ఆరామం గంగాధర్, బిజెపి నాయకులు, లాయర్ హరికృష్ణ, బాలగంగాధర్, జ్యోతి ప్రసాద్, జనసేన , తెలుగుదేశం నాయకులు తదితరులు ఉన్నారు.

# జిల్లాకు జీవనాడి పేరూరు, భైరవానితిప్ప ప్రాజెక్టులు

## – ఈ రెండు ప్రాజెక్టులకు నీరివ్వాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

## – సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే

**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాకు పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులు జీవనాడుల్లాంటివని ఈ రెండు ప్రాజెక్టులను పూర్తిచేయాలని సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా వేదిక మీద ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ విజయోత్సవసభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేసి మహిళాలోకానికి అండగా నిలిచారన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతి మహిళ ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5వేలు కలిపి 7వేల రూపాయలు



అందించారన్నారు. ఇలా పథకాలన్నీ అమలు చేసి మా అనంతపురం జిల్లాలో సభ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఒక సైకో సీఎం వల్ల రాష్ట్రంతో పాటు.. మా ప్రాంతం కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని సునీత అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేరూరు ప్రాజెక్టు కోసం 803 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభించిందన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లక భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రైతులకు పరిహారం అందించేలా చూడాలని జలవనురుల శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబును విజ్ఞప్తి చేశారు. అలాగే భైరవానితిప్ప ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తే.. ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంతానికి నీరు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ముగిసిన తర్వాత జిల్లాకు కొన్ని ప్రత్యేక వరాలు ప్రకటించారు. ఇందులో భాగంగా జీడిపల్లి నుంచి పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులకు నీరు అందించే పనులు ఈ ఏడాదే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నిక బలహీన వర్గాల విజయం..

## – బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపరాష్ట్రపతి ఎన్నిక కేవలం వ్యక్తి ఎన్నిక కాదు నిమ్న వర్గాల గౌరవానికి సంబంధించిన విషయం. ఇది బలహీనవర్గాల విజయమని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యల్.నాగేంద్ర కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం ఉప రాష్ట్రపతి బాధ్యతలలో ప్రధానమైనవి కానీ కాంగ్రెస్ పార్టీ ఈ బాధ్యతల్ని రాజకీయ కోణాల్లో చూడటం బాధాకరం అన్నారు. సామాజిక న్యాయం పట్ల నెహ్రూ కుటుంబానికి ఉన్న హేళన భావజాలాన్ని రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి సమాజానికి దేశ అత్యున్నత పదవుల్లో ప్రాతినిధ్యం రావాలనే ఆకాంక్షలను బిజెపి కి అవకాశం ఉన్న ప్రతిసారి నెరవేరుస్తున్నది అందుకే సకల జనుల పార్టీగా బిజెపి ని ప్రజలు ఆదరిస్తున్నారు. చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతిగా ఎన్నికవడం దేశ ప్రజాస్వామ్యానికి ఒక పండుగ అనారు. సమాజ వాణి, హక్కులు, గౌరవం ప్రతిధ్వనించేలా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ ఆశిస్తున్నది అని రాధాకృష్ణన్ ఎన్నిక ద్వారా అర్థం అవుతుంది ఇది వికసిత భారత్ వైపుకి కొన్ని అడుగులను జోడిస్తుందని నాగేంద్ర అన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన జెసి పవన్ కుమార్ రెడ్డి..

తాడిపత్రి, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభకు బుధవారం విచ్చేసిన డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ను టిడిపి నాయకులు జేసీ పవన్ కుమార్ రెడ్డి ఎలిప్యాడ్ ప్రాంగణంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డిప్యూటీ సీఎం అనంతరం జిల్లాలోని రాజకీయ పరిస్థితులను జెసి పవన్ ని అడిగి తెలుసుకున్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



లేపాక్షి, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ఉప వైద్యాధికారిని మందుల వాణి తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అమల వుతున్న అన్ని జాతీ య ఆరోగ్య కార్యక్ర మాల పురోగతి గురించి చర్చించారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం నందు రాబోవు కాలానుగుణంగా వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో మండల వైద్యాధికారి రాజ్ కుమార్, సిహెచ్ఓ సీతాలక్ష్మి, ఎంపీ హెచ్వో సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి ఆరోగ్య కేంద్రం సిబ్బం ది పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్యక్రమానికి తరలిన టిడిపి శ్రేణులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యట నలో భాగంగా అనంత పురంలో నిర్వహించే సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.



# అనంత సభ సూపర్ హిట్





## ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జంటకి ఆదర్శ వివాహం

అనంతపురం, మేజర్ న్యూస్ : కూడేరు మండలం కొర్రకోడు గ్రామానికి చెందిన అల్లావుద్దీన్, అనే దివ్యాంగునికి నార్పల (మండలం) వెంకటాంపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే దివ్యంగురాలితో కలసి ఈరోజు కురుగుంట గ్రామంలో దివ్యాంగుల అసోసియేషన్ సమక్షంలో అంగరంగ వైభవంగా వివాహం జరిపించడమైనది. ఇరు కుటుం బాల పెద్దలతో కలసి మాట్లాడి వారి ఇష్టపూర్వకంగా వివాహం చేయడమైనది. అందరి సమక్షంలో వరుడు అల్లాద్దీన్ నివాసం దగ్గర ముస్లిం పెద్దల సంప్రదాయం ప్రకారం 11 గంటల సమయంలో వివాహం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫి, జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి దేవి, ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, తో పాటు కమిటీ మెంబర్లు నామాల ఈశ్వర్, నాగభూషణ, సర్ఫునిషా, షేక్షావలి, రామాంజనేయులు, వికలాంగుల సహాయకుడు సుధాకర్ ఇతర దివ్యాంగులు , కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లి చేయడం జరిగింది.

## అనాథాశ్రమానికి బియ్యం, పండ్లు విరాళం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్. కిరణ్ కర్నా టక రాష్ట్రం బెంగళూరులో ఉన్న సో కేర్ ఐ ఎన్ డి అనాథశ్రమానికి బుధవారం నాలుగు బస్తాలు బియ్యం, 25 కిలోల జామ పండ్లు విరాళంగా అంద జేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ హరీష్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసధార సేవా సంస్థ ద్వారా అనాథ పిల్లల కోసం తమ వంతుగా సాయం చేశామన్నారు. అదే విధంగా ఏపీలో పాఠశాలలకు ప్రభుత్వ సెలవులు వచ్చి నప్పుడల్లా సో కేర్ అనాథశ్రమానికి వెళ్లి తనకున్న విద్యా జ్ఞానాన్ని పిల్లలకు ఉచితంగా అందజే స్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సో కేర్ అనాథశ్రమం సెక్రటరీ నాగేష్ బాబు, సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి సీఈసీ సభ్యుడు అనారోగ్యంతో మృతి



తనకల్లు, /నల్లమాడ, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి సీఈసీ సభ్యులు, నల్లమాడ మాజీ జడ్పిటిసి, ప్రస్తుత తనకల్లు జడ్పిటిసి భర్త జక్కల ఆదిశేషు (46) అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందినట్లు వారి బంధు వులు తెలిపారు. వైఎస్ఆర్సిపి జక్కల ఆదిశేషు పార్టీలోకి చేరి... కదిరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు. ఆయన చేసిన కృషి కారణంగానే 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపొందినట్లు మండల పార్టీ నాయకులు పేర్కొ న్నారు. మండలంతో పాటు కదిరి నియోజ కవర్గంలో గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి, మసీదుల నిర్మాణం కోసం, పలువురి పేదలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మండలంలోని బొంతలపల్లి జక్కల ఆదిశేషు స్వగ్రామం. నేడు స్వగ్రామానికి భౌతిక ఖాయం తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. మాజీ జడ్పిటిసి మృతి సందర్భంగా నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు.

## జనసేన రమణ, లాల్ స్వామి ఆధ్వర్యంలో భారీగా తరలిన శ్రేణులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన జిల్లా అధ్యక్షులు, చైర్మన్ టిసి వరుణ్ ఆదేశాల మేరకు, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనలతో అనంతపురం జనసేన నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ రాయల్, లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు నారాయణపురం మేజర్ పంచాయతీ నుంచి భారీగా ప్రజలు తరలి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, పంచాయతీకి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో విజయోత్సవ సభకు చేరుకున్నారు.



# సూపర్ సిక్స్ హిట్ కార్యక్రమానికి అతి తక్కువ మందితో బయలుదేరిన బస్సులు

పరిగి మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ హిట్ ప్రోగ్రాంలో భాగంగా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం ధనాపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు సూపర్ సిక్స్ హిట్ కార్యక్రమమును విజయవంతం చేయడానికి బుధవారం అతితక్కువ మంది డ్వాక్రా మహిళలు ఉపాధి హామీ పనికి వెళ్లే కొంతమంది వెళ్ళడం జరిగింది. ఇందులో టిడిపి పార్టీ కార్యక్రమాలకు నిత్యం వెళ్లే టిడిపి కార్యకర్తలు కూడా లేరు .ధనాపురం పంచాయతీలో కుల మతాలకు అతీతంగా ఎక్కువ కుటుంబాలు తెలుగుదేశం పార్టీకి చెందిన వారే,అయితే ఈ కార్యక్రమానికి యువకులు కానీ మహిళలు కానీ ఎక్కువ మంది వెళ్లలేక పోయారు ఎందుకంటే ఈ గ్రామంలో ఒకే ఒక నాయకుడు మాత్రమే ఉండాలనుకున్నాడో ఏమో మరి అతను గ్రామంలో ఉన్న టిడిపి నాయకులను కలుపుకోవడం కానీ మాట్లాడగాని మరి ముఖ్యమైన కార్యక్రమాల్లో మరెవరితోనో కల్పించడు, యువతను రాజకీయాలకే దూరంగా ఉంచేటువంటి నైజం అతనిది సూపర్ సిక్స్ హిట్ కార్యక్రమం గురించి ఏ ఒక్క నాయకులతోను గ్రామానికి సంబంధించిన వాళ్ళతో మాట్లాడలేదు కేవలం అతనికి సంబంధించిన కొంతమందిని మందిని మాత్రమే తీసుకువెళ్లారు. ఎప్పుడు ఎలక్షన్ జరిగితే ముందు రెండు రోజులు మాత్రమే గ్రామంలో ప్రజలతో అతనికి అవసరం. ఆ తరువాత ప్రజలకు ఏదో మంచి చేసేస్తాం



అన్నట్టుగా కలరింగ్ ఇవ్వడం ప్రజలకు ఎటువంటి సేవలు కూడా అతని ద్వారా చిన్న సమస్యలు కూడా పరిష్కారం చూపలేడు రాజకీయ నాయకులకు దగ్గరగా ఉంటాడు. ఎవరైనా గ్రామంలో ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో ముందుకు వెళితే వారిని ఎక్కడ కూడా వారికి అవకాశం లేకుండా చేస్తాడు. ఇంత జరుగుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ తెలుసుకోలేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది .గ్రామంలో ప్రజలు టిడిపి కార్యకర్తలు ప్రజలు మంత్రిగారి మీద నమ్మకం కోల్పోతున్నట్లు తెలుస్తుంది. గ్రామంలో అందరితో కలిసి ప్రజల ఏదైతే అవసరము వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపించే సరైన యువ నాయకులకు అవకాశం కల్పిస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు.

# పోరాటయోధుడు కామ్రేడ్ పిఎస్ శర్మ

### సీపీఐ రాష్ట్రనేత సంజీవప్ప

**కుందుర్పి, మేజర్ న్యూస్** : పోరాటయోధుడు స్వర్గీయ పంచాంగం సుబ్బరాయ శర్మ ఆశయాలు కొనసాగిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి సంజీవప్ప పేర్కొన్నారు. ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ యోధుడు కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎర్రజెండా అంటే గుర్తుకువచ్చే మొదటి వ్యక్తి స్వర్గీయ పిఎస్ శర్మ 23వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద పిఎస్ శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అనేకమంది ఘన నివాళులర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి శివలింగప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఎండి సంజీవప్ప మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర, భూపోరాట యోధులు, మార్క్సిస్టు మేధావి పిఎస్ శర్మ సనాతన సాంప్రదాయ కుటుంబంలో జన్మించి ఎనిమిది వరకు చదువుకున్న బహుభాషా కోవిదుడు చిన్న వయసులోనే ఇంటిని వదిలి ఉద్యమానికి ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బొంబాయి నావిక తిరుగుబాటు ఉద్యమంలో పాల్గొన్న శర్మ కర్ణాటకలోని కార్మిక సంఘం బలోపెతనానికి ఎంతో కృషిచేశారు. అనంతరం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసిన శర్మ బెస్తరపల్లి భూస్వామి రమణయ్య శెట్టికి వ్యతిరేకంగా నాటి కమ్యూనిస్టు యోధులు నీలంరాజశేఖర్ రెడ్డి, బంగి



ఏరి స్వామి, ఆదినారాయణరెడ్డి ఐదుకలు సదాశివన్, బీటీ రామప్పతో కలిసి పోరాటాలు చేసి 50,000 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో భాగంగా ప్రజాసంఘాలేన విద్యార్థి, యువజన, మహిళా కార్మిక, రెత్తు సంఘాల బలోపెతనంకై ఆయన తీవ్రంగా శ్రమించారు. ప్రజలందరినీ కళ ద్వారా ఎప్పటికప్పుడు మేలుకొలుపే ప్రజానాట్య మండలికి సైతం అనేక మంది కళాకారులు అందించిన యోధుడు పిఎస్ శర్మ అన్నారు. ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ బలోపేతనం కోసం ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు హరిదాసులు, వైగోపాల్, మాజీ ఎంపీపీ గిరిజ, బీటీ తిరుపాల్, రఘువీర, మహాదేవ, ఈరన్న, రంగస్వామి, కదరంపల్లి గోపాల్, పట్టణ కార్యదర్శి శ్యాముల్, ఏఐవైఎఫ్ నాయకులు మధు, హనుమంతరాయుడు, రవి, సి.హనుమంతరాయుడు, రాజ్ కుమార్, మహేష్, తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్సిఆర్ఏని పునరుద్ధరించండి




**కనేకల్లు, మేజర్ న్యూస్** : పేద ప్రజలకు అండగా స్థాపించిన ఆర్డిటి సమస్త రెన్యువల్ చేయాలని కణేకల్ పంచాయితీ పరిధి ప్రజలు సర్పంచ్ గని కలిసి చర్యలు తీసుకోవాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఆర్డిటి అభిమాన సంఘ నాయుకులు దయానిధి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు రూపాలలో నిరసన కార్యక్రమాలను పార్టీలకతీతంగా పేద ప్రజలు, ఆ సంస్థ లబ్దిదారులు చేపట్టిన విషయం విధితమే కరువు జిల్లాలో పేదల ప్రత్యక్ష దైవంగా భావించే ఫాదర్ పెర్రర్ ఆర్డిటి ని స్థాపించిన ప్రాంతంలోనే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అనే కార్యక్రమం పేరుతో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహిస్తున్నారు. చాలా సంతోషం ఐతే పేదరిక నిర్మూలనలో భాగంగా సంస్థ చేపడుతున్న సామాజిక సేవలను కొనసాగించుటకు తక్షణ చర్యలు తీసుకుంటే పేదల గుండెల్లో కూటమి పాలకులు చెరగని ముద్ర సంపాదించుకుంటారన్నారు. కావున ఉమ్మడి జిల్లాలోని 14మంది ఎంఎల్ఏ లు, ఎంపీ లు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి స్పష్టమైన హామీనీ ఇప్పించి సంస్థను ఆదుకుని, అండగా నిలబడితే పేద ప్రజలను ఇక అన్ని విధాలుగా ఆదుకున్నట్లే అని తెలిపారు. ఇందులో ఆర్డిటి అభిమానులు వెంకటేశులు, గోపాల్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆప్తమాలజీలో రజత పతకం సాధించిన డాక్టర్ రాజి



అనంతపురం, మేజర్ న్యూస్ : విజయవాడ వేదికగా నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్నాతకోత్స వంలో అనంతపురం నగరానికి చెందిన డాక్టర్ రాజి కి ఆప్తమాలజీ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గవర్నర్ నజీర్ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రస్తుతం అనంతపురం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జనరల్ మెడిసిన్ విభాగంలో పీజీవిద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

### సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ

## విజయవంతం వెనుక ప్రజలే మూల స్తంభం

### – ఉమ్మడి జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు– హరీష్ బాబు



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతం చేయడం పట్ల ఉమ్మడి అనంత జిల్లా వాసులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ %–% సూపర్ హిట్" మహాసభను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పిలుపు మేరకు ఘనవిజయవంతం చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు, ప్రత్యేకంగా ధర్మవరం శాసనసభ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ధర్మవరం ప్రజలకు మంత్రి తరఫున మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,"సూపర్ సిక్స్ సూపర్ హిట్ మహాసభను విజయవంతం చేయడం ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు, మరి ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, సమష్టి కృషి ఏ స్థాయిలో ఉందో మరోసారి నిరూపించారన్నారు. ఈ విజయానికి ప్రతీ ఒక్క కార్యకర్తకు, నాయకుడికి, అలాగే ధర్మవరం ప్రజలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందనీ. భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రతి కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తుందని మా నమ్మకం అందరిలో ఉందన్నారు.

## చిన్నారి నవనీను అభినందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్..

### – ఏక్ పేడ్ మాకీ నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రులు సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలను అనుసరించి ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ఐదు మొక్కలను కేంద్రీయ విద్యాలయ నందు మూడవ తరగతి చదువుతున్న సుంకర నవని ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ పాల్గొని చిన్నారి నవనీ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశలను అనుగుణంగా తల్లి పేరు మీద మొక్క నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో నడిపిస్తున్న చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజం లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆరోగ్య ఆంధ్రప్రదేశ కు, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కు పాటుపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్, రాష్ట్ర బిజెపి స్టేట్ సెక్రటరీ సంధి రెడ్డి శ్రీనివాస్,అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ ఎం చంద్రశేఖర్ ,బిజెపి నాయకులు పార్లమెంట్ అధ్యక్షులు లలిత్ బిజెపి నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్పీచ్‌కు దద్దరిల్లిన సూపర్ హిట్ సభ



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంనకు శింగనమల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూటమి నాయకులు భారీగా తరలి వెళ్ళడం జరిగింది. సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ దీపం పథకం తెచ్చి మహిళల వంటింటి కష్టాలు తీర్చారని తెలిపారు.దీపం పథకం ద్వారా ఉచితంగా ఏటా 3 సిలిండర్లు ఇస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికే రూ.1704 కోట్లు ఖర్చు చేసి 2.45 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెలియజేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం సంతోషకరమని తెలియజేశారు.శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి అత్యధికంగా ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.